మినీ ఎయిర్‌పోర్టు భూముల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం మండల పరిధిలోని విజలాపురం, కిలాకి పోడు, అమ్మవారిపేట, కృష్ణరాజపురం తదితర పరిసర ప్రాంతంలో గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మినీ ఏర్పోటుకు భూములను స్థలం కేటాయించారు అయితే ప్రభుత్వం మారడంతో ఏర్పోటు ప్రక్రియ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది కాగా మళ్ళీ తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏర్పోటుకు చెందిన భూములను గురువారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఇతర అధికార బృందంతో స్థలాన్ని పరిశీలించారు.

2

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 12 జులై 2024 8 పేజీలు

కందిపప్పు, బియ్యం

ప్రజలకు అందుబాటు ధరలలో లభించే దిశగా

ప్రభుత్వం చర్యలు

: జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం

విశాలాంధ్ర - తిరుపతి : కందిపప్పు, బియ్యం ప్రజలకు అందుబాటు ధరలలో లబించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సంయుక్త కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం పేర్కొన్నారు.గురువారం ఉదయం స్థానిక తిరుపతి రైతు బజార్ నందు కందిపప్పు, బియ్యం ప్రజలకు అందుబాటు ధరలకు ఉండేలా ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు అదుపులో ఉంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ధరలను తగ్గించి వినియోగదారులకు ఉపశమనం కలిగించటానికి ప్రభుత్వ స్థాయిలో హెూల్సేల్ కిరాణా మర్చెంట్స్ మరియు రైస్ మిల్లర్స్ ప్రతినిధులతో రాష్ట్రస్థాయిలో ఒక సమావేశం ఏర్పాటు చేసి నిత్యావసర సరుకుల ధరలు తగ్గించి వినియోగదారులకు అందించే విధంగా ఒప్పందం కుదుర్చుకుందని, ఈ ఒప్పందంలో భాగంగా

2

తిరుపతి జిల్లాకు ఆయిల్ పామ్ ఒక వరం

వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులను వినియోగించడం ద్వారా ఖర్చు, సమయం ఆదా

: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - వడమాలపేట : కదిరిమంగలం గ్రామ పరిధిలోని రైతు పొలాల్లో రాస్ - కృషి విజ్ఞాన కేంద్రం వారు చేపట్టిన డ్రోన్ పైలట్ ద్వారా పురుగు మందులను పంట పొలాలకు డ్రోన్ ద్వార పిచికారి చేసే విధానం ఎంతో ఉపయుక్తంగా ఉందని, అలాగే విత్తనాలు చల్లే రోలర్ ఎంతో ఉపయోగకరంగా ఉందని, డ్రిప్ స్ప్రింక్లర్ల ద్వారా నీటిని ఎఫెక్టివ్ గా వాడుకోగలమని నూతన యాంత్రీకరణ విధానాలను వ్యవసాయంలో వినియోగించడం ద్వారా తక్కువ పెట్టుబడితో

2లో

2లో

రోడ్డ ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

అభివృద్ధిపైనే దృష్టి క్రేంద్రీకరించాం

- టీడీపీ వ్యక్తిగత కక్షసాధింపులకు పాల్పడదు
- మాజీ ఎమ్మెల్యే భద్రత కోరితే నా గన్‌మెన్‌లను పంపుతా
- జర్నలిస్టుల సమస్యలు నా దృష్టికి వచ్చాయి
- దొంగే దొంగా.. దొంగా.. అని గగ్గోలు పెడుతున్నట్లు ఉంది వ్యవహారం
- కూటమి నేతలతో ఎంపీ, ఎమ్మెల్యే సమావేశం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : కూటమిలో చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ప్రతినెల సమావేశాలను నిర్వహించుకుంటామని ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు,ఎమ్మెల్యే పులివర్తి నానిలు అన్నారు.గురువారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నేతలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పులివర్తి నాని మీడియాతో మాట్లాడారు.చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేశాం.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు మొదలు పెట్టాం.చంద్రగిరి పట్టణానికి స్మశాన వాటిక, తిరుమల నడక భక్తులకు వసతి సౌకర్యం,రాయలచెరువు రోడ్డు మరమ్మత్తులు,చెరువు కట్ట సమస్యలు,చిన్నగొట్టిగట్లు, యర్రావారిపాళెం నీటి సమస్య, తలకోన బ్యాక్ వాటర్ ను చెరువులకు అనుసంధానం చేయడం,నేంద్రగుంట,

2

మినీ ఎయిర్‌పోర్టు భూముల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మినీ హెయిర్ స్ట్రిప్ నిర్మాణంతో రైతులకు అందుబా టులోకి తెచ్చేందుకు కూరగాయలు ,పారిశ్రామిక ఎగుమతులకు అనువుగా ఉంటుందని మినీ ఏర్పోటును త్వరితగతిన పనులు ప్రారంభించి నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులను ఆదేశించడం జరిగిందని ఇప్పటికే భూములు ఇచ్చిన రైతులకు వారి వారి బ్యాంకు ఖాతాలకు నగదును జమ చేశామని, కోర్టు సమస్యల్లో ఉన్న భూములను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, పి ఎస్ మునిరత్నం , డాక్టర్ సురేష్ బాబు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మునస్వామి , రామ్మూర్తి, మరియు ఆర్డీవో శ్రీనివాసులు, మండల తహసిల్దార్ శ్రీధర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ ఒక వరం

(మొదటి పేజీ తరువాయి) ఎక్కువ ఆదాయం పొందే పుష్కల అవకాశాలు ఉన్నాయని, ఆయిల్ పామ్ మన జిల్లాకు ఒక వరం అని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం వడమాల పేట మండలం కదిరి మంగలం గ్రామంలో రాస్ –కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి వారు పైలట్ ప్రాజెక్టుగా కదిరి మంగళం గ్రామ పరిధిలో రైతు పొలంలో పురుగుమందులను డ్రోన్ ద్వారా పిచికారి చేసే విధానంపై అవగాహన కల్పించి డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నందున తక్కువ ఖర్చుతో వాటిని రైతులకు అందుబాటులో తెచ్చినందున కలెక్టర్ వారిని అభినందిస్తూ రైతులకు సూచిస్తూ వ్యవసాయంలో యాంత్రికరణ పద్ధతులను వినియోగించడం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చే అవకాశాలు ఉంటాయని డ్రోన్ ను వినియోగించి మందు పిచ్చికారి చేయడానికి ఎకరాకు 10 ని.నుండి 15 నిమిషాల లోపు సరిపోతుందని, డ్రమ్ సీడర్ వినియోగించడం ద్వారా యూనిఫామ్ గా వరుసగా విత్తనాలను భూమిలో నాటడం జరుగుతుందని, దీనివలన కూలీల ఖర్చు, సమయము ఆదావుతుందని రాబడి పెరుగుతుందని రైతులు అందరూ అంగీకరిస్తే ఒక డ్రోన్ పైలట్ ఏర్పాటుకు సిహెచ్చి గ్రూపుకు సబ్సిడీ ద్వారా లోన్ అందజేయడం జరుగుతుందని తద్వారా గ్రామంలోని రైతులు వాటిని నామ మాత్రపు ధర అద్దెతో వినియోగించుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం కెవికె హెడ్ శ్రీనివాసులు సదర డ్రోన్ ను ఎగురవేసి రైతు పొలంలో పురు మందును పిచికారి చేసి చూపించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు వివరిస్తూ వడమాల పేట మండలంలో బిపిటి 3082, కేవిఎం 733 నూతన వరి వంగడాలు బిపిటి 5204 సోనా మసూర (వ్యాధులు రావడం వలన ఎక్కువ పురుగు మందులు వాడాల్సి వస్తుంది) కి ప్రత్యామ్నాయంగా సాగు చేయడం ద్వారా ఇవి 130 రోజులలోనే పంట చేతికి అందుతుందని తెలిపారు. రాస్ – కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా 30 మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అధికారులు వివరించారు అనంతరం కలెక్టర్ రైతులకు గ్రీన్ మ్యాన్యూర్ సీడ్ ను పంపిణీ చేశారు.అనంతరం పాదిరేడు గ్రామ పరిధిలోని ఆయిల్ పామ్ నర్సరీని, అలాగే డ్రిప్ ఇరిగేషన్ పోర్టబుల్ స్ప్రింక్లర్స్, మినీ స్ప్రింక్లర్స్ వాడుతున్న రైతుల పొలాలను పరిశీలించారు. ఉద్యాన శాఖ అధికారి వివరిస్తూ జిల్లాలో 151 హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు అవుతున్నదని, ఈ సంవత్సరానికి 400 హెక్టార్ల లక్ష్యంగా నిర్దేశించారు అని 147 మొక్కలు 20 నుండి 29 వేల రూపాయల సబ్సిడీ తో ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, అంతర పంటలకు సబ్సిడీ రూ.5250 ఇవ్వడం జరుగుతుందని, అలాగే 5250 రూపాయలు ఎరువులకు సబ్సిడీ ప్రతి సంవత్సరం నాలుగు సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అంతే కాకుండా కలెక్టర్ వివరిస్తూ తక్కువ నీటితో పొలమంతటికి నీటిని సరఫరా చేయడానికి డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని, వినియోగించుకోవాలని సూచించారు. గ్రామస్తులు స్మశాన వాటికకు స్థలం గురించి కలెక్టర్ కోరగా వారంలోపు స్థలాన్ని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తాశిల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దశరథరామిరెడ్డి, ఏపీఎంఐపి పిడి సతీష్, తాసిల్దార్ రాజనర్సింహ, ఎంపీడీవో సుజాత, ఏ డి ఏ లు ధనుంజయ రెడ్డి, రమేష్, విజయ్ కుమార్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చర్యలు

(మొదటి పేజీ తరువాయి) జిల్లాలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హోల్సేల్ కిరాణా మర్చెంట్స్ అసోసియేషన్ మరియు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో దాదాపు 16 కౌంటర్లను ఏర్పాటు చేసి అందులో తిరుపతి, గూడూరు లోని రెండు రైతు బజారు కౌంటర్లతో పాటు ఏర్పాటు చేశామని, సదరు ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో 16 కౌంటర్ల ద్వారా దాదాపు 593 మంది లబ్ది దారులకు 1516 కిలోల బియ్యం, 1002 కిలోల కందిపప్పు అమ్మడం జరిగిందనీ, కేజీ కందిపప్పు ధర మార్కెట్ లో కిలో రూ.181 ఉండగా రూ.160 కు అమ్మడం జరుగుతోందని, స్టీమ్డ్ రైస్ మార్కెట్ ధర రూ.56 ఉండగా రూ.49 కి అమ్మడం జరుగుతోందని, పచ్చి బియ్యం మార్కెట్ ధర రూ.53 ఉండగా రైతు బజార్లలో రూ.48 అమ్మడం జరుతోందని, వినియోగ దారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జెసి కోరారు. అలాగే సంబంధిత నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీ లు సదరు కార్యక్రమాన్ని వారి పరిధిలో నేడు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు యువకులు మృతి

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : తడ – శ్రీకాళహస్తి రహదారి యందు జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే సంఘటన స్థలంలో మృతి చెందిన సంఘటన.ఇతర రాష్ట్రానికి జీవనోపాధి కొరకు వచ్చిన వలస కూలీలు ముగ్గురు యువకులు దుర్మరణం పాలైన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై వెంకటే నరసింహ అందించిన సమాచారం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మండలంలోని ఆలత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీనిధి రాజా పార్కింగ్ సొల్యూషన్ పరిశ్రమ నందు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వలస కూలీలుగా పనిచేస్తున్న యువకులు బపూన్ సింగ్, రాజాసింగ్, సుఖేదేవ్ సింగ్, లు నెలసరి జీతం బుధవారం తీసుకున్నారు, గురువారం వీరిలో ఒకరికి అనారోగ్యం కారణంగా, మరిద్దరు ఇంటి సరుకులు తీసుకోవడానికి, తొట్టంబేడు మండలం కారకొల్లు పంచాయతీ పరిధి లోని దొంగలముడు గ్రామానికి చెందిన టి వినోద్ అదే పరిశ్రమలో ప్రొడక్షన్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. అతని దిశక్రవాహనాన్ని తీసుకొని , ముగ్గురు యువకులు శ్రీకాళహస్తి పట్టణంలో ఇంటి సరు కులు కొనుగోలు చేసి వైద్యం చేయించుకుని తిరిగి ఆలతూరు గ్రామా నికి వస్తున్న సమయంలో మండలంలోని పార్లపల్లి గ్రామ సమీపాన ఉన్న బ్రాందీ షాప్ మలుపు వద్ద , బి ఎన్ కండ్రిగ మండల నుండి శ్రీకాళహస్తికు వెళుతున్న కారు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ముగ్గురు యువకులు సంఘటన స్థలంలోని మృతి చెందారన్నారు సంఘటనా స్థలంలో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలంలో జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారన్నారు, జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు.

అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించాం

(మొదటి పేజీ తరువాయి) పెనుమూరు డబుల్ రోడ్డు వంటి అభివృద్ధి పనులు కోసం ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు తో కలిసి ముందుకు వెళుతున్నాం.పాకాల రైల్వే జంక్షన్ లో లోడింగ్,అన్ లోడింగ్ పాయింట్ ఏర్పాటు కోసం రైల్వే మంత్రికి లేఖ రాయడం జరిగింద న్నారు.గతంలో ఉన్న ప్రజాప్రతి నిధి ఏవిధంగా దోచుకున్నాడో అందరికీ తెలిసిందే.. ఆయన అవినీతి బాగోతాన్ని బయటకు తీస్తుం టే నాపై బురద చల్లాలని చూస్తున్నాడు.ప్రాణం ఉన్నంత వరకు అవినీతికి పాల్పడను.నా పేరు చెప్పి అవినీతికి పాల్పడితే సహించను. నన్ను చంపడానికి ప్రయత్నించినా భగవంతుడు ప్రాణాలతో ఉంచాడంటే ప్రజలకు సేవ చేయడానికే అని భావిస్తున్నారు. అభివృద్ధికి సలహాలు ఇస్తే పార్టీలకు అతీతంగా పాటిస్తాను.అలా కాకుండా పదే పదే బురద జల్లే ప్రయత్నం చేస్తే 2020 నుంచి 2024 వరకు జరిగిన భూ స్కాములన్ని బయటకు తీస్తాను.ఎవరు ఏ సహాయం కావాలని వచ్చినా అందుబాటులో ఉండి చేస్తాను. విలేకరుల సమస్యలు కూడా నా దృష్టికి వచ్చాయి.గతంలో ఇంటి స్థలాలు పొందలేని జర్నలిస్టులకు ఎంపీ, కలెక్టర్ సహకారంతో పట్టా లు మంజూరు చేయిస్తాను. తెలుగుదేశం పార్టీ ఎక్కడా వ్యక్తిగత కక్షసాధింపులకు పాల్పడడం లేదు.ఎక్కడ ఏ చిన్న సమస్య తలెత్తినా పోలీసుల సహకారంతో చర్యలు తీసుకుంటున్నాం.ప్రతిపక్ష నేత భద్రత కూడా తెలుగుదేశం పార్టీదే.. మరింత భద్రత కావాలన్న నా గన్ మెన్ లను కూడా పంపుతాను.నాలుగు సంవత్సరాలు అభివృద్ధి పై దృష్టి సారించి 5వ సంవత్సరం మళ్లీ ప్రజల్లోకి వెళుతాను. రాయలచెరువు కట్ట ఎలాంటి పరిస్థితుల్లో కోతకు గురి కాదు.పబ్లిసిటీ పిచ్చి ఉంటే హంగామా చేయవచ్చు.ఇరిగేషన్ ఇతర అధికారులతో చర్చిస్తున్నాం. నాలుగేళ్లలో కట్ట కింద,పైన ఉన్న గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్య పరిష్కారిస్తాం. వరదలకు కొట్టుకు పోయిన బ్రిడ్జిల నిర్మాణానికి అంచనా వ్యయం వేయించాం.రూ.53 కోట్లు అవుతుంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు సేకరిస్తాను. తనపల్లిలో ఒక రైస్ మిల్ నుంచి డబ్బులు అడిగినట్లు సాక్షి పత్రికలో రాసుకొచ్చారు.అక్కడి స్థానికులు రైస్ మిల్ ద్వారా పొల్యూషన్ వస్తుందని ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ఆధారంగా పొల్యూషన్ అధికారులు పరిశీలించి సీజ్ చేశారు. అందులో డబ్బులు డిమాండ్ చేశారన్నది అవాస్తవం.ఆర్యవైశ్య సంఘాల నేతలతో కూడా చర్చించి అక్కడ జరిగిన ఘటనలను గురించి వివరించాను.వారు కూడా సమ్మతించారు.అక్కడ ప్రజలకు అభ్యంతరం లేకుంటే నా ప్రమేయం ఏమీ ఉండదని చెప్పాను. చంద్రగిరిలో ఇళ్లు నిర్మించుకోవడానికి స్థలాలు పరిశీలిస్తున్నాను.ఈ క్రమంలో చంద్రగిరిలో రెండు ఎకరాలు చూడడం జరిగింది.ఆ స్థలం వైసీపీకి చెందిన ఒక కాంట్రాక్టర్ దని తెలిసి విరమించుకు న్నాను.ఇంతలో కాంట్రాక్టర్ ను బెదిరించి రూ.7 కోట్లు భూమి రాయించు కున్నానని వారి పత్రికలో రాయించు కున్నారు.చిత్తూరులో ఉన్న నా క్వారీ విక్రయించి చంద్రగిరిలో ఇళ్లు కట్టుకోవాలని నిర్ణయిం చుకున్నాను.సొంత నిధు లతో ఇంటినైతే నిర్మించుకుంటాను.కమీషన్లు తీసుకుని బ్రతకాల్సిన అవసరం నాకు లేదు.కమీషన్లకు అలవాటు పడిన వారికి ఆ బుద్ధి ఉంటుంది.పక్క వైట్ మనీతో స్థలాన్ని కొనుగోలు చేసి సంబంధించిన రికార్డ్స్ కూడా మీడియాకు అందజేస్తాను.రూ.57కోట్లు మఠం భూమి నాని కబ్జా చేశారని మళ్లీ బ్లూ మీడియాలో ప్రచురించారు.ఆ స్థలం అష్టవధాని మేడసాని మోహన్ కి చెందినది.ఆ స్థలం అన్యాక్రాంతం అవుతుంటే అప్పటి డిఎస్పీ నరసప్ప,ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి కాపాడడం జరిగింది . నాని 57 కోట్లు స్వాహా అని బురద పూస్తున్నారు. దొంగే దొంగా.. దొంగా.. అంటూ ప్రచారం చేస్తున్నారు.నా గురించి నా వ్యక్తిత్వం గురించి ప్రజలకు తెలుసు.ప్రస్తుతం నా దృష్టంతా అభివృద్ధి పైనే కేంద్రీకరిం చానని ఎమ్మెల్యే పులివర్తి నాని స్పష్టం చేశారు.

డిజిటల్ అసిస్టెంట్లను జేఏలుగా నియమించండి

– ఎమ్మెల్యే వినతి

విశాలాంధ్ర – కార్వేటినగరం : సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్గా విధులు నిర్వహి స్తున్న సిబ్బందిని వారి యొక్క విద్యార్హతను బట్టి జూనియర్ అసిస్టెంట్లుగా నియ మించాలని గురువారం నియోజక వర్గంలోని డిజిటల్ అసిస్టెంట్లు ఎమ్మెల్యేగా స్వగృహంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డిజిటల్ అసిస్టెం ట్లు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయంలో రిక్రూట్మెంట్ 2019లో పంచాయతీ సెక్రెటరీ (గ్రేడ్(6)) డిజిటల్ అసిస్టెంట్ లో దరఖాస్తు చేసుకోవడానికి గ్యాడుయేషన్, కంప్యూటర్ సైన్స్ సబ్జె ఉండాలని ఆంక్షతో దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో బీటెక్, ఎం,టెక్,ఎంసిఏ అలాగే 20 శాతం మంది పిహెచ్డి చేసిన వారు ఉన్నారు.మాలో అత్యధికంగా సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, అదేవిధంగా ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసిన వారు ఉన్నారని పేర్కొన్నారు. ఇంతటి ఉన్నత విద్య అనుభవం ఉన్న వారిని డిజిటల్ అసిస్టెంట్ గత ప్రభుత్వం నియమించి అపెండర్ పే స్కేల్ ఇచ్చి అన్యాయం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డిజిటల్ అసిస్టెంట్ టైటిల్ ఇచ్చి మా పోస్టులకు సర్టిఫికెట్ జాబ్ ఇచ్చినప్పటికీ మమ్మల్ని అన్ని డిపార్ట్మెంట్ అధికారుల నుంచి కింద స్థాయి సిబ్బంది వరకు కార్యాలయాల్లో జిరాక్స్ ఆపరేటర్లుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాలలో వీఆర్వో లాగిన్ లో డిజిటల్ అసిస్టెంట్లు పని చేయలేదని నాకు షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చారని తెలియజేశారు. తమకు ప్రమోషన్లు పంచాయతీ కార్యద ర్శులను, పదోన్నతి బంగారులో ఉన్న ఇప్పటికి నాలుగు గ్రేడ్లలో కార్య దర్శులు ఉండగా వారు పదోన్నతి పొందలేపే మాకు ఉద్యోగ విరమణ వయసు వచ్చేస్తుందని విన్నవించారు. కాబట్టి పంచా యతీరాజ్ డిపార్ట్మెంట్ నుంచి డిజిటల్ అసిస్టెంట్ ను తప్పించి మా విద్యారత భర్తీ ఉద్యోగం జీతాలు అమలు చేయాలని ప్రమోషన్ ఛానెల్ను 35 రకాల డిపార్ట్మెంట్ లో పదోన్నతి కల్పించాలని ఎమ్మె ల్యేను కోరారు. అందులో విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్లు కంప్యూటర్ టీచర్స్ డిప్లమా కళాశాల డిగ్రీ జూనియర్, ఐటిఐ, కళాశాలలో లేదా ఉన్నత పాఠశాలలో పదో న్నత కల్పించాలని తమకు స్టాంపు రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెం ట్లుగా ఆరు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్రమంలో భాగంగా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు.

వాహనదారులు జర జాగ్రత్త :ఎస్ఐ



విశాలాంధ్ర–గుడిపాల : మద్యం తాగి వాహనాలు నడిపితే పదివేల రూపాయలు జరిమానా జైలు శిక్ష తప్పదని గుడిపాల ఎస్సై నరేంద్ర కుమార్ అన్నారు, గురువారం ఆయన నరహరి పేట వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. అనంతరం వాహన రికార్డులు సరిగా లేని వాహనదారులకు జరిమానాలు విధించారు.

చిన్న కుటుంబం చింతలేని కుటుంబం

విశాలాంధ్ర – సోమల : సోమల మండలం లో చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అంటూ సోమల గ్రామపురవీధులలో గురువారం వైద్య సిబ్బందితో సోమల పి. హెచ్. సి వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

VI JUDGE
Before the Motor Accident Claims Tribunal at Chennai
M.C.O.P.No.4441of 2023
1. G.M. Naveen ....Petitioner
-VS-
1. Hasthi Murali and another ...Respondents
Mr. Hasthi Murali, s/o H. Chellamaraju, No. 19-8/189,M3, SBI Colony, Tirupathi, Pin-517501.
Take notice that the above case has been posted to 01.08.2024 at about 10.30 a.m for your appearance. Appear on that day before the above court in person or through your advocate without fail or otherwise the matter will be heard and decided in your absence.
M/s V. Venkatesam & T. Rajanandhini, Counsel for the Petitioner.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఉర్దూ హైస్కూల్ నందు చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష పాల్గొని విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ సుహేల్ భాష మాట్లాడుతూ పాఠశాల ప్రారంభ ఆరంభంలోనే విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యాసామాగ్రిని రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు గతంలో ఎన్నడూ ఈ విధంగా విద్యార్థులకు సరైన సమయంలో పాఠ్యపుస్తకాలు అందించిన సందర్భం లేదన్నారు అది కేవలం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారన్నారు గత ఐదు సంవత్సరాలు కాలంలో వైసీపీ ప్రభుత్వం విద్యాశాఖను గాలికి వదిలేసి విద్యార్థుల బాగోగులు చూసిన పాపాన పోలేదన్నారు నాడు నేడు పేరు చెప్పి కోట్లాది రూపాయలు దండుకున్న తప్ప ఏ ఒక్క పాఠశాలను అభివృద్ధి చేయలేదన్నారు కూటమి ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు విద్య శాఖకు నిధులు వెచ్చించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే విద్యాసామాగ్రిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులంతా మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని కోరుతున్నామన్నారు.

చదల గ్రామంలో పర్యటించిన కూటమినేతలు

విశాలాంధ్ర - పుంగనూరు: చదల గ్రామంలో పర్యటించడానికి వెళ్లిన కూటమి నేతలకు గ్రామంలోని టిడిపి జనసేన నాయకులు ఘన స్వాగతం పలికి కూటమి నేతలను ఘనంగా సన్మానించారు అనంతరం సచివాలయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలను కూటమీనేతులు అందజేయడం జరిగింది వీటిని సచివాలయంలో పొందుపరచాలని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామానికి విచ్చేసినటువంటి మాకు ఘన స్వాగతం పలికిన టిడిపి జనసేన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు రాష్ట్రంలో అధికారంలోకి కార్యకర్తల కృషితోనే ఉమ్మడి పార్టీలు అధికారంలోకి రావడం జరిగిందని కూటమి ప్రభుత్వ పరిపాలన వలన రాష్ట్రం సుభిక్షంగా ఉండడం జరుగుతుందన్నారు గత వైసిపి ప్రభుత్వ దాడులకు భయపడి బయట రాకుండా ఇండ్లకే పరిమితమైన టిడిపి జనసేన వారంతా బయటికి వచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని కోరడం జరిగింది రాష్ట్రంలో గత ప్రభుత్వం లాగా ఎటువంటి దాడులు జరగవని ప్రశాంతంగా ప్రజలు జీవించే అవకాశం ఉంటుందని మీరంతా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సివిరెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి మాజీ ఎంపీపీ రత్నమ్మ వెంకట్ రెడ్డి నరేష్ రాయల్ చైతన్య రాయల్ హరి నాయక్ బాలాజీ నాయక్ బొడ్డు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 73వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - పుంగనూరు: ఆర్టీసీ డిపో ఆవరణంలో ఎంప్లాయిస్ యూనియన్ 73 వ వార్షికోత్సవ వేడుకలను ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు సివిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి పట్టణ మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దేశాది ప్రకాష్ సీనియర్ అడ్వకేట్ వెంకట ముని పాల్గొని పూజా కార్యక్రమాలు చేపట్టి ఎంప్లాయిస్ యూనియన్ జెండాను ఎగరవేసి భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు పంచుకొని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఎంప్లాయిస్ 73 సంవత్సరాలుగ యూనియన్ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు 73 సంవత్సరాలుగా ఆర్టీసీ ఉద్యోగుల భద్రత కోసం పోరాటం చేస్తూ ఎప్పటికప్పుడు ఉద్యోగులును కాపాడుకుంటూ ముందుకు సాగుతున్న ఈ ఎంప్లాయిస్ యూనియన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు ఇదేవిధంగా ఎంప్లాయిస్ యూనియన్ ఐక్యమత్యంగా రానున్న రోజుల్లో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నామన్నారు ఎంప్లాయిస్ యూనియన్ కు రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ గిరి సుకుమార్ బాబు సద్దాం హుస్సేన్ గంగాధర ప్రసాద్ స్వామి జనసేన పార్టీ నుండి టౌన్ అధ్యక్షుడు నరేష్ రాయల్ రాయలసీమ జోనల్ ప్రోగ్రాం కన్వీనర్ చేయుచున్నారాయల్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పురపాలక పరిధిలోని గాంధీనగర్ ప్రాంతం వద్ద ఉన్న టిడ్కో గృహా సముదాయంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు కోట గ్రామానికి గ్రామానికి చెందిన నవకోటి సందీప్ (31) మనస్థాపానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అన్నారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి ఎస్. ఐ హుటాహుటిన చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి. 108 వాహనం ద్వారా గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేకచర్యలు

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం వసతి గృహాల అధికారులు గురువారం ఊరందూరులో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శ్రీకాళహస్తీశ్వర స్వామి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా శుభాకాంక్షలు తెలియచేశారు. వసతి గృహాల సమస్యలపై ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధికారులతో చర్చించారు. శ్రీకాళహస్తిలో వసతి నిర్వహణపై విమర్శలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో గల సమీకృత వసతి గృహం తాను ఇటీవల పరిశీలించానని... అక్కడ వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించానన్నారు. ఈ వసతి గృహంలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి ఒక పరిశ్రమ నిర్వాహకులతో చర్చించానన్నారు. కార్పోరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో వారు వసతి గృహంలో వసతులు ముందుకు వచ్చారన్నారు. ఈ పనులు త్వరలోనే పూర్తి చేస్తారన్నారు. ఇక శ్రీకాళహస్తి పట్టణంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను కూడా సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామ న్నారు. ఇందుకు పరిశ్రమల వారితో చర్చిస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే తన లక్ష్యమన్నారు. ప్రశాంత, అహ్లాదకర వాతావ రణంలో విద్యార్థులు చదువుకోవాలన్నారు. వార్డెన్లు కూడా విద్యార్థు లకు మెరుగైన వసతులు కల్పించడానికి సహకరించాలన్నారు. వసతి గృహాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. వసతి గృహాల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలని ఆయన సూచించారు. వసతి గృహాల భవనాలకు ఏవైనా మరమ్మతులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. అందరం కలసి వసతి గృహా లను కార్పోరేట్ స్థాయిలో మారుద్దామని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని కలిసిన వారిలో వార్డెన్లు రామయ్య, కిరణ్ తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

: ఏపిఎం సుధారాణి

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలో మహిళా సమైక్య కేంద్రంలో గురువారం మహిళల సర్వసభ్య సమావేశం జరిగింది ఇందులో ఏపీఎం సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక అభివృద్ధికి తొలి బీజం వేశారని గుర్తుచేశారు అప్పటివరకు వంటింటికి మాత్రమే పరిమి తమైన మహి ళలును నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు ప్రస్తుతం మహారాణులుగా వెలుగొందుతున్నారని ఆమె అన్నా రు, అదేవిధంగా వివో లీడర్లను మార్పులు చేర్పులు పై చర్చించారు, ఇందులో ఎంపిక కాబడిన మండల సమైక్యో పఅదికరులు అధ్యక్షురాలు వి కార్తి, కార్యదర్శి సంధ్య, కోశాధి కారి జమునలు ఎంపిక కాబడ్డారు. ఈ కర్యక్రములో దిగా తెలుగుదేశం నాయకుడు సాంబశివ నాయు డు స్థానిక ఎంపీటీసీ విజయలక్ష్మి మాజీ జెడ్పిటిసి సుమతి, చిన్ని డిఎం డి, చిట్టి బాబు జాబ్స్ కోఆర్డినేటర్ మరియు సీసీలు, వీవో లీడర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సాంబ శివ నాయు డు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముం దంజలో ఉండాలని నారా చంద్రబాబు నాయుడు ప్రత్యే కంగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని దీనిని అందరు మహిళలు సద్వినియోగించుకుని తమ కాళ్ళ మీద తామే జీవించేటట్లు ఇతరు లను ఆశ్రయించకుండాఇంకొకరికిసాయంచేసేవిధంగాజీవించాలన్నారు.

శెభాష్... బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-తొట్టంబేడు: దివంగత రాష్ట్రమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ శెభాష్ అనిపించు కున్నారు. బొజ్జల బృందమ్మ 72వ జన్మదిన వేడుకలు గురువారం శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. వందలాది మంది టీడీపీ శ్రేణులు, అభిమానులు ఊరందూరుకు వెళ్లి బొజ్జల బృందమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అయితే బొజ్జల బృందమ్మ పేద విద్యార్థినుల మధ్య తన జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని భావించారు. ఇందులో భాగంగా తొట్టంబేడు మండల పరిధిలో బంగారమ్మకాలనీ వద్ద గల బీసీ బాలికల వసతి గృహానికి వచ్చారు. అక్కడ వసతి గృహ విద్యార్థినుల మధ్య తన జన్మదిన వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థి నులకు అందరికీ మిఠాయిలు, చాక్లెట్లు పంచి పెట్టారు. విద్యార్థినులు అందరూ బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకున్నారు. అనంతరం వసతి గృహ వార్డెన్ విజయకుమారిని బొజ్జల బృందమ్మ ఘనంగా సన్మానించారు. వసతి గృహ విద్యార్థినులకు విజయకుమారి చేస్తున్న సేవలను బొజ్జల బృందమ్మ కొనియాడారు. బొజ్జల బృందమ్మ స్వయంగా వచ్చి వసతి గృహంలో తన జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడంతో విద్యార్థి నులు అందరూ ఆనందంలో మునిగి పోయారు.

సీపీఐ సమావేశం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో ఈ నెల 15వ తేదీ సోమవారం జరగనున్న సీపీఐ నియోజకవర్గ స్థాయి సమావేశం జయప్రదం చేయాలని ఆ పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సీపీఐ కార్యాల యంలో గురువారం తొండు మల్లిఖార్జున అధ్యక్షతన మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జనమాల గురవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ఈనెల 15వ తేదీన సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలో ప్రభుత్వ భూములు భూ బకాసురులు విచ్చల విడిగా ఆక్రమించారన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీలు సాగు చేయ డానికి సెంటు భూమి లేక నానా ఇబ్బందులు పడుతున్నార న్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కూడా లేవన్నారు. అయినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పేదలు అధికారుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేదని ఆయన వాపోయారు. ఈ సమస్యలపై సమావేశంలో చర్చించి పోరా టాలకు భవిష్యత్ ప్రణాళిక తయారు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మించల శివకుమార్, నాయ కులు రాజయ్య, మణి, శివ, సుబ్రహ్మణ్యం, గాయత్రి, సాంబ య్య, భక్తవత్సలం, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆశ్రమంలో బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- తొట్టంబేడు: తొట్టంబేడు మండలం శివనాథపురంలో గల అమ్మ ఆశ్రమంలో గురువారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంబయ్యపాళెంకు చెందిన మునిరాజేశ్వరి అలియాస్ చిట్టెమ్మ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిపారు. ఇందులో భాగంగా అమ్మ ఆశ్రమంలో గల వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. బొజ్జల బృందమ్మ ఆరోగ్యంగా ఉండాలని మునిరాజేశ్వరి కోరుకున్నారు. అదేవిధంగా ఆమె ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. బొజ్జల బృందమ్మకు జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆశీస్సులు అన్ని వేళలా ఉండాలని మునిరాజేశ్వరి కోరుకున్నారు. బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు అమ్మ ఆశ్రమంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మునిరాజేశ్వరి కుమారుడు ఆదూరిబాలాజీరెడ్డి, ఆశ్రమనిర్వాహకురాలు భూదేవి పాల్గొన్నారు.

వాడ వాడలా ఘనంగా బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు

- పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ 72వ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు వాడవాడలా ఘనం గా జరుపుకున్నారు. బొజ్జల బృందమ్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని శ్రీకాళహస్తి పట్టణంలోని "కుమారస్వామి తిప్ప" వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమమును శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, పచ్చూరు వివేక్ గౌడ్, ఎం.పి. సీను, రాకేష్, శరవణ కుమార్, మహేష్, నవీన్‌ల ఆధ్వర్యంలో చేపట్టారు. అన్నదాన కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పేదలకు అన్నదానం చేశారు. అనంతరం బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ బృందమ్మ ప్రధానమైనటువంటి సమస్యలను గుర్తించి, చొరవ తీసుకొని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయంలో జరుగు తున్న అక్రమాలు,అవినీతి, స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు మెరుగైన వైద్యం, అదేవిధంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూలంకుశంగా వారి సమస్యలను తెలుసుకొని యుద్ధప్రాతిపధికన శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్తూ సమస్యలను పరిష్కరించు కోవడంలో "బృందమ్మ" అనుభవాన్ని ఈ సంద ర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు వాకచర్ల గుర్రప్ప శెట్టి, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ డి.వి.నారా యణ, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని భాష, పట్టణ కార్యనిర్వ కార్యదర్శి వజ్రం కిషోర్, కటికం సుబ్రహ్మ ణ్యం, పురుషోత్తం నాయుడు, జనసేన నాయకులు మాధవ మహేష్, కంఠా సుబ్రహ్మణ్యం, మందల సుబ్రహ్మణ్యం, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి కుమారి, సంజాకుల మురళి, దావాల ధనంజయులు, కరీం, అస్మత్, మస్తాన్, మారం శివ, సంజాకుల మురళి, మాజీ కౌన్సిలర్ గిరిధర్, ధారా పాండు, మధు,వెంక టరమణ, మణి, ఊహ, జయశ్రీ, ఈశ్వరి, దివ్య, షేక్ నీలు, తదితరులు పాల్గొన్నారు.

నూతన మెకానిక్స్ అసోసియేషన్ ఏర్పాటు

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: నాయుడుపేట నూతన మెకానిక్స్ అసోసియేషన్ నియామకం గురువారం జరిగింది. పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల మెకానిక్స్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, అధ్యక్షులుగా తిరుణామల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఎస్డి ఆలీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ టిడిపి నేత నెలవల రాజేష్ లకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మెకానిక్ లకు ఆటోనగర్ ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్.నెలవల విజయ శ్రీ సహకారంతో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి లను కలసి ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మెకానిక్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి లకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెకానిక్స్ అసోసియేషన్ నాయకులు దశరధ ,నజీర్,రమేష్, ప్రసాద్,రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి ఘన సన్మానం

గ్రామాల్లో సైతం మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు గురువారం ఏపీ జిఎన్‌జిఓ సులూరుపేట తాలూకా అధ్యక్షులు . జనార్ధన్, కార్యదర్శి కే.రవికుమార్ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెల విజయశ్రీని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణం నందు శాలవా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నెల వల విజయ శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏదైనా సౌకర్యాలు కావాల్సి వస్తే తమ దృష్టికి తీసుకొని వస్తే ప్రభుత్వం ద్వారా ఆసుపత్రికి కావాల్సిన వసతులను సమకూరుస్తామని తెలిపారు. అలాగే ప్రైవేట్ హాస్పిటల్ కి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల నందు మెరుగైన వైద్య సేవలను అందిస్తామన్నారు. పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో సైతం మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవో సంఘ అధ్యక్షులు జనార్ధన్ మాట్లాడుతూ మన శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ ఎంతోమందికి వైద్య సేవలు అందించడమే కాకుండా సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఆమె శాసన సభ్యురాలుగా పోటీచేసి సులూరుపేట నియోజ కవర్గ చరిత్రలోనే తొలి మహిళా శాసన సభ్యురాలుగా గొప్ప విజయం సాధించారు. ఆమె పేరు లోనే విజయం ఉంది అని ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎస్సై రహీం రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రమేష్ బాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ లావణ్య, డాక్టర్ స్టీఫెన్, డాక్టర్ షఫీ, డాక్టర్ నవీన, డాక్టర్ దాక్షాయిని, చిన్నపిల్లల డాక్టర్ వీరభద్రం, డాక్టర్ చంద్రకళ, హెడ్ నర్స్ లక్ష్మీ కుమారి, ఆరు పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్స్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, వెంకటేష్, మాధవ నాయుడు, అలవల శ్రీనివాసులు, బండారి ఆంజనేయులు, ఎన్జీవోస్, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

- ప్రత్యేక విక్రయ కేంద్ర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు:నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. గురువారం సత్యవేడు నేతాజీ రోడ్డులోని బిబిఎస్ రెసిడెన్సీ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నాణ్యమైన నిత్యావసర సరుకుల ప్రత్యేక విక్రయ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు నిత్యావసర వస్తువులు కొనలేక,ఏమి తిన లేక పస్తులు ఉండే పరిస్థితి తలెత్తిందన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి నాణ్యమైన దేశావాళి కందిపప్పు కేజీ రూ.160 లకు,నాణ్యమైన పచ్చి బియ్యం కేజీ రూ.48, స్టీమ్ బియ్యం కేజీ రూ.49లకు అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామాంజనేయులు,డిటి రవి చంద్రబాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్,వీఆర్వో ఇళయరాజ టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ అధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుం దర రామిరెడ్డి,నాయకులు బిబి ఎస్ రెడ్డి,లోకయ్య రెడ్డి,సుబ్ర హ్మణ్యం రాజు, అమావాస్య రెడ్డి,శశి నాయుడు, మురళి(కోళ్ల చిన్న) నారాయణ,తులసి,షణ్ముగం,పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

పేదలు సైతం సన్న బియ్యం తినాలి : ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పేదలు సైతం నాణ్యమైన సన్న బియ్యం భోజనాన్ని పోషక విలువలతో కూడిన కూరలతో కలిపి తినాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైస్ మిల్స్ అసోసియేషన్స్, హోల్ సేల్ మర్చంట్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్ల ద్వారా తక్కువ ధరలకే నిత్యవసర వస్తువులను అందిం చేందుకు ప్రత్యేక విక్రయ కేంద్రాలను ప్రారంభించడం హర్షిణీయమని కొని యాడారు. గురువారం ఎమ్మెల్యే పట్టణంలో అయ్యప్ప జనరల్ స్టోర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకాశాన్ని అంటిన నిత్యవసర వస్తువులను పేదలకు తక్కువ ధరకే అందించి ప్రజలందరూ సంతోషంగా ఉండేలా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మొన్న ఉచిత ఇసుక, నేడు తక్కువ ధరలకు నిత్యవసర వస్తువులు ను అందించేందుకు ముందుకు రావడం శుభ పరిణామామని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేజీ బియ్యం రూ.48కు, కందిపప్పు కేజీ రూ.160 రూపాయలకు అందించేలా విక్రయాలు ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘువీర్, టీడీపీ నేతలు విజయ్ కుమార్, ముని రాజా నాయుడు, చెంచయ్య నాయుడు, దశరథ చారి తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో కృష్ణ జింక మృతి

విశాలాంధ్ర - గుడిపాల : వీధి కుక్కల దాడిలో జింక మృతి.. గుడిపాల... కుక్కల దాడిలో జింక మృతి చెందిన సంఘటన మండలంలోని పాపసముద్రం పంచా యతీ అడవి చేను గ్రామంలో గురువారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే ఓ అడవి జింక గ్రామంలోని నివాసాలలోకి చొరబడటంతో వీధి కుక్కల కంటపడింది అనంతరం కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో దాడిలో గాయ పడిన జింక అక్కడికక్కడే మృతి చెందింది అయితే పంచనామా నిర్వహిం చవలసిన అటవీశాఖ అధికారులు అక్కడి దరిదాపులలో కూడా కనపడకుండా పోవడం గమనార్హం స్థానికులనే ఖననం చేయవలసిందిగా చెప్పినట్లు సమాచారం.

తిరుచానూరు హరిజనవాడ గ్రామానికి

స్మశాన వాటిక లేదు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ని కలిసి సమత సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆరే కళ్యాణ్ మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం తిరుచా నూరు పంచాయతీలో ఉండే తిరుచానూరు హరిజన వాడ గ్రామానికి కొన్ని సంవత్సరాలుగా స్మశాన వాటిక లేదు ఎవరైనా వ్యక్తి ఆ గ్రామంలో మరణిస్తే ఎదురుగా ఉన్న చెరువులో దహన క్రియలు చేసు కుంటున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు ఈ విషయమై విన్నవించిన ఎలాంటి చర్యలు తీసు కోలేదు. తమరు తక్షణమే స్పందించి ఈ గ్రామానికి 1 ఎకరా భూమిని కేటాయించాలని కోరుచున్నాము. ఈ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని వీలైనంత త్వరగా స్మశాన వాటికని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనికులు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి చిరంజీవి గారు మరియు తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆరే కళ్యాణ్ జిల్లా జనరల్ సెక్రెటరీ గండికోట సుబ్రహ్మణ్యం సమతా సైనిక దళ్ జిల్లా నాయకులు రాజ. మత్తు గజేంద్ర సుబ్రమణ్యం మరియు ఎస్ నాగేంద్ర బాబు చంద్రగిరి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కూడా పాల్గొనడం జరిగింది.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు

- ఏ వన్ సర్వీసెస్ కాంట్రాక్టర్ల వేధింపులు ఆపాలి
- కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - తిరుపతి : కార్మికుల పెండింగ్ జీతాలు ఈఎస్ఐ పిఎఫ్ వెంటనే చెల్లించాలి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర ల పిలుపు మెటర్నిటీ హాస్పిటల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల జనరల్ బాడీ సమావేశం మెటర్నిటీ హాస్పిటల్ ఆవరణలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి మహేంద్రలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేటర్నిటీ హాస్పిటల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మి కులకు ఐదు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని అడిగితే కాంట్రాక్టర్లు బెదిరిస్తున్నారని లెక్కలేని సమాధానాలు చెప్తున్నారు అని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం సక్రమంగా చెల్లించడం లేదని పిఎఫ్ అకౌంట్ లో కార్మికుల డబ్బులు జమ కావడం లేదని కార్మికుల సంఖ్యను పెంచాలని నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలని గుర్తింపు కార్డులు డి ఎం హెచ్ ఓ గారి ద్వారా ఇప్పించాలని అలాగే నాణ్యమైన పరికరాలు వస్తువులు కార్మికులందరికీ అందజేయాలని అందుకోసం ఏఐటి యు సి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది .ఈనెల 18వ తేదీన మేటర్నిటీ హాస్పిటల్స్ సూపరిండెంట్ గారికి కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వాలని అలాగే కాంట్రాక్టర్లతో కార్మికుల జీతాలు పిఎఫ్ ఖాతాల్లో డబ్బులు జమ ఈఎస్ఐ కార్డుల పంపిణీ తదితర సమస్యలపై చర్చించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశం లో పారిశు ధ్య కార్మికుల నాయకులు గుర్రమ్మ వనజ ముని రాజమ్మ నాగజ్యోతి లక్ష్మీ హంస భాయి పద్మ అన్నపూర్ణ లీలా దీప శాంతి మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

తాగునీటి పైపు లైన్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని పాకాల గ్రామపంచాయతీ పరిధిలో రెండు కిలోమీటర్ల మేర నూతనంగా ఏర్పాటు చేయనున్న త్రాగునీటి పైపులైన్ నిర్మాణానికి గురువారం టిడిపి నాయకులు భూమి పూజ నిర్వహించారు. పాకాల గ్రామ పంచాయతీలోని గాంధీ నగర్, గుట్ట కింద ఇండ్లు, బాలాజీ కాలనీ ,శివాజీ నగర్ , వల్లి వార్ వీధి, కరీం తుల్లా బాద్, శ్రీనివాస నగర్ ప్రజలు తమ ప్రాంతంలోని తాగునీటి సమస్యను చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని దృష్టికి తీసుకుని రాగా వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో చర్చించి పట్టణంలోని పొగతోట వద్దనున్న నూతన బోరు నుండి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో పట్టణంలోని పొగతోట వద్దనున్న నూతన బోరు నుండి రెండు కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు కోసం గురువారం మధ్యాహ్నం టిడిపి నాయకులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వర్ చౌదరి, కనకరాజ్, సుధాకరయ్య, రావిళ్ళ మోహన్, డేవిడ్ సురేష్ ,జియావుద్దీన్, కాలప్ప, రమణ, మోహన్, విజయలక్ష్మి, గౌతమి, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషలో బోధనకు కృషి చేయండి

విశాలాంధ్ర - పలమనేరు : నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం పాఠశాల విద్య మాతృభాషలో ఉండే విధంగా కృషి చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావుకు తెలుగు సాహిత్య సంస్కృతి సమితి అధ్యక్ష కార్యదర్శులు పి తులసినాథంనాయుడు, పుష్ప లు వినతి పత్రం అందించారు దేశవ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలలో వారు వారి మాతృభాషలో విద్యాబోధన జరిగేలా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు ఆయనను కలిసిన వారిలో భాస్కర్, రవి ,మురళి, వినోద్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కంచనపల్లె గ్రామ రెవిన్యూ అధికారి లహరి హెచ్చరించారు. తొట్టంబేడు తహసీల్దారు శివరామసుబ్బయ్య ఆదేశాల మేరకు గురువారం కంచనపల్లె రెవిన్యూ పరిధిలోని సర్వే నంబరు:234-1లో 1.54ఎకరాల ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ భూమిలో ఎవరైనా ప్రవేశిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని లహరి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలారి రమణయ్య పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ధర్మరాజస్వామి ఆలయం ముస్తాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణం చెన్నై రోడ్డులో ఉన్న శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. శుక్రవారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు ఇక్కడ నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ముక్కంటి ఆలయ అధికారులు ఇక్కడ అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలంకరణ ఆకట్టుకుంటోంది. కాగా ఈ ఆలయంలో 12న అంకురార్పణ, ధ్వజారోహణం, 13న సాండవ విద్యాభ్యాసం, 14న హిడింబాసుర, బకాసురవధ, 15న మత్స్యయంత్ర చేధన, 16న ద్రౌపతీ కల్యాణం, 17న రాజసూయ యాగం, 18న ద్రౌపతీ వస్త్రాపహరణం, 19న అర్జున తపస్సు, 20న ఉత్తర గోగ్రహణం, అర్జునుడు ఆవుల మలవేయుట, 21న దుర్యోధన, దుశ్శాసన వధ, అగ్నిగుండ ప్రవేశం, 22న వసంతోత్సవం, ధ్వజావరోహణం, 23న కుంభం, 24న పార్వేట ఉత్సవం నిర్వహించనున్నారు.

పాదయాత్రకు గూడూరులో ఘన స్వాగతం

విశాలాంధ్ర - గూడూరు : బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు చంద్రబాబు సీఎం అయినందున తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనార్థం కాలినడకన పోతున్నారు. గూడూరు - వెంకటగిరి పోయే బైపాస్ రోడ్డులో గూడూరు పట్టణానికి చెందిన టీడీపి నాయకుడు మాముడూరు హరికృష్ణ వారికి త్రాగు నీరు , అల్పాహారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగుతుందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. సేవా సేవా కార్యక్రమాల్లో గూడూరు ఎమ్మెల్యే ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనదారులు

హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలి

విశాలాంధ్ర-పలమనేరు: ద్విచక్రవాహనాలను నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ను ధరించి వాహనాలను నడపాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ పగడాల శ్రీనివాస రావు స్పష్టం చేశారు. ఈ మేరకు పలమనేరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పరమ శివప్ప, ఎల్. భాస్కర్, కృష్ణమూర్తి లతోపాటు మరికొందరు న్యాయవాదులు కలిసి బసవన్న కట్ట వీధి నుండి న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ర్యాలీలు చేపట్టి హెల్మెట్లు ధరించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవా దులు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్లను ధరించాల న్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఎంతోమంది హెల్మెట్లు ధరించకపోవడంతో తలకు గాయాలై మృత్యువాత పడ్డ సంఘటనలు ఎన్నో చోటు చేసుకున్నయన్నారు. దీంతో ఆ కుటుంబంలోని పెద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందితే ఆ కుటుంబం మొత్తం నడివీధిన పడే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఆర్థికంగా ఎదిగేందుకు ఏ లాంటి అవకాశం ఉండదన్నారు. కావున ప్రతి ఒక్కరు ద్విచక్రవాహనాలను నడిపేటప్పుడు ముందుగా కుటుంబ సభ్యులను గుర్తించుకొని హెల్మెట్ ధరించి నడపాలని ద్విచక్ర వాహనదారులకు వారు హితవు పలికారు.

బోరుకు మోటార్ ఏర్పాటు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: పదేళ్ల కల సాకారం... తిరుపతి రూరల్ మండలం తనపల్లి పంచాయతీ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ వాసుల పదేళ్ల కలను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సాకారం చేశారని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలచంద్రా రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో వేసిన బోరుకు ఆయన గురువారం మోటర్ అమర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీ వాసులకు మంచి నీటిని సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, భూపాల్, మురహరి, రమణ, ఢిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తలనీలాల బహిరంగ వేలం

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం ఊట్ల వారి పల్లి సమీపంలోని ఆనంద్ గిరి పై వెలసి యున్న సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయంలో ఈనెల 27వ తేదీ నుండి 31 తేదీ వరకు నిర్వహించు ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించు తలనీలాలు పోగు చేసుకొను హక్కు పాద రక్షలు, వాహనాల పార్కింగ్, కొబ్బరి చిప్పలు పోగుచేసుకొను హక్కు కొరకై 13వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి యువరాణి తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొన దలచినవారు తలనీలాలు పోగుకొరకై పదివేల రూపాయలు, పాదరక్షలు, వాహనాల పార్కింగ్, కొబ్బరి చిప్పల పోగు కొరకు వెయ్యి రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలం పూర్తయిన వెంటనే మొత్తం సొమ్ము చెల్లించాలని ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

ప్రపంచ జనాభా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పోస్ట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని డాక్టర్ సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేఖ మాట్లాడుతూ 2023 నాటికి మొదటి స్థానంలో చైనా జనాభా ఉండడం జరిగిందని దానిని భారత్ అధికమించడం జరిగిందని తెలియ జేశారు. ప్రజలకు సమస్యలపై అవగాహన కల్పించి వాటి పరిష్కరించడానికి వనరులు సమీకరణ బలోపేతం చేయడానికి ప్రతి ఏట జనాభా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. అలాగే స్త్రీ లకు తగిన వయసులోనే వివాహం చేయాలన్నారు. వివాహం తర్వాత రెండు సంవత్సరాల వరకు గర్భం దాల్చరాద న్నారు. బిడ్డల మధ్య ఎడం కావాలను స్త్రీ పురుషులకు గర్భ నిరోధక సాధనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కుటుంబ నియంత్రణ అంటే కేవలం ఇద్దరు పిల్లలతో ఆపరేషన్ చేయించుకో వడం కాదన్నారు. తక్కువ సంతానముతోనే చిన్న కుటుంబంగా పరిమితం చేసుకో వాలన్నారు. చైనాకు మించి భారత్ జనాభా ఉండ న్నారు. జనాభా పెరగడం వల్ల అనేక సమస్యలు పొత్పన్నమవుతాయని జనాభా పెరగడం వల్ల అనేక సమస్యలు ఏర్పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ, ఎల్.టి.డేవిడ్ ఫార్మసిస్ట్, పుష్ప, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సాక్షాత్కార వైభవోత్సవాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాల్లో రెండో రోజైన గురువారం రాత్రి స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం రాత్రి 7 గంటల నుండి హనుమంత వాహనంపై స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. జులై 12న గరుడ వాహనసేవ జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

పాయ్యలో 34 స్టాటర్లు చోరీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పొయ్య గ్రామ పరిధిలోని పంట పొలాల్లో బుధవారం రాత్రి 25మంది రైతులకు చెందిన 34 స్టాటర్లు దొంగలు చోరీ చేశారు. ఒకేసారి ఇన్ని స్టాటర్లు చోరీ చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ చోరీ ఇంతవరకు ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

రహదారి పై చెత్త వేశారో ఇక బాదుడే.!

- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారి పై నిఘా
- ఉల్లంఘనులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు
- తరచూ వేసే ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూతలపట్టు - నాయుడు పేట జాతీయ రహదారికి ఇరువైపులా ఎటువంటి చెత్తావేదారం వేయకుండా చూడవలసిన దిగా సాయినగర్, లింగేశ్వర నగర్, ఓటేరు, అవిలాల, గాంధీపురం, వేదాంతపురం, శ్రీనివాసపురం గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులను డివిజన్ పంచాయతీ అధికారిణి ఎం.రూపారాణి కోరారు. గురువారం డివిజనల్ పంచాయతీ కార్యాలయంలో ఈఓఆర్డీ ఏ.గిరిధర్ రెడ్డి అధ్యక్షతన సర్పంచ్లు, పంచాయితీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్ లతో డివిజన్ పంచాయతీ అధికారిణి ఎం.రూపారాణి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారికి ఇరువైపులా చెత్తావేదారం వేయకుండా ఇకపై రూ. 10,000 జరిమానా విధించి, తరచూ వేసే ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పగటిపూట, రాత్రి పూట ఒక వ్యక్తిని నిఘా ఉంచి చెత్త వేయకుండా చూడాలని సర్పంచ్ లను కోరారు.

ఘనంగా బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దివంగత రాష్ట్ర మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు గురువారం ఊరందూరులో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు కేక్ కట్ చేసి బొజ్జల బృందమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. బొజ్జల బృందమ్మ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కాగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల నుంచి వందలాది మంది టీడీపీ శ్రేణులు, అభిమానులు ఊరందూరుకు వచ్చి బొజ్జల బృందమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

శ్రీచైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: స్పేస్ సెటిల్‌మెంట్ ప్రాజెక్టులో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రతిభచాటారు. పట్టణంలోని జయరామరావు వీదిలో గల శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం హైస్కూల్ నందు చదవుతున్న 10 మంది విద్యార్థులు నాసా హానరబుల్ ప్రైజెస్ అందుకున్నారు. వీరు చేసిన ప్రాజెక్టు స్పేస్ సెటిల్‌మెంట్ లేదా కాలనికి ఈ బహుమతులు లభించాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాఠశాల ఏజిఎం సి.సురేష్ పాల్గొని పిల్లలకు నాసా ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ సి.సుధాకర, డీన్ జి.నాగరాజు, ఎఓ శివకృష్ణరాజు, ప్రైమరీ ఇన్‌ఛార్జి మాధవీలత, ప్రీప్రైమరీ ఇన్‌ఛార్జి వి.గౌరి పాల్గొని పిల్లలకు బహుమతులు అందజేశారు.

ఘనంగా బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర బొజ్జల బృందమ్మ జన్మదినం సందర్భంగా 9వ వార్డు యూత్ మైనారిటీ నాయకుడు జావీద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టి, పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకిర్ అలీ, క్లస్టర్ ఇన్‌ఛార్జి కంటా రమేష్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షఫీ, కోపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఖాదర్ బాషా, వెంకటేష్ చౌదరి, రామచంద్రయ్య, మాజీ కౌన్సిలర్ గిరి, మీర్జా, చాన్ భాష, మీర్జావలి, మహిళా అధ్యక్షురాలు సుమతి, కుమారి, నయేమా, ఆజాద్, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన ఏనుగులతో అడవి ఏనుగుల కట్టడి

- కర్ణాటక నుంచి ఐదు శిక్షణ పొందిన ఏనుగులను పలమనేరుకు తెచ్చేందుకు కార్యాచరణ
- ఎమ్మెల్యే చేతుల మీదుగా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఎలిఫెంట్ డ్రైవ్ వాహనం ప్రారంభం
- ఏనుగుల దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబీకులకు రూ. 5 లక్షల చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-పలమనేరు: కర్ణాటకలో శిక్షణ పొందిన ఏనుగులను ఈ ప్రాంతానికి తీసుకొచ్చి అడవి ఏనుగులను కట్టడి చేసేం దుకు చర్యలు తీసుకునే ఆలోచన చేస్తున్న ట్లు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం ఏనుగుల దాడులను కట్టడి చేసేందుకు అటవీశాఖ ఏర్పాటు చేసిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీం ఎలిఫెంట్ డ్రైవ్ వాహనాన్ని డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ చైతన్య కుమార్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపంజాణి మండలం పెద కాప్పల్లి పంచాయతీ జిట్టంవారిపల్లికి చెందిన గంగయ్య ఏనుగుల దాడిలో గతంలో మృతి చెందగా ఆయన భార్య మునిలక్ష్మమ్మకు రూ. 5లక్షల నష్టపరిహారపు చెక్కును ఆయన చేతుల మీదుగా అందించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ.... పలమనేరు నియోజకవర్గంలో ఏనుగుల వల్ల తీవ్రమైన నష్టం జరుగుతూ ఉందన్నారు. గతం నుంచి ఏనుగుల దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం గానీ అధికారులు గానీ రకరకాల విధానాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. అయి నా ఏనుగులను పూర్తిగా కట్టడి చేసే వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తపరి చారు. ఏనుగుల దాడులతో గ్రామాల్లో వ్యవసాయం చేసుకొనే రైతులకు పంట, బోర్లు తో పాటు ప్రాణ నష్టం అధికంగా పలమనేరు నియోజకవర్గంలోనే జరుగుతు ఉందన్నారు. ఇది వరకే ట్రెంచ్‌లు కొట్టడం, సోలార్ ఫెన్సింగ్ వేశాం, ఇప్పుడు హ్యాంగింగ్ ఫెన్సింగ్ కూడా కొంత వరకు ఏర్పాటు చేయడం జరిగిందని... టివల్ల పూర్తిగా కట్టడి అయ్యే పరిస్థితులు కనబ డడం లేదని పేర్కొన్నారు. అందుకు ఫారెస్ట్ అధికారులు ఒక పరిష్కారాన్ని ఆలోచించా రని వివరించారు. కర్ణాటక నుంచి శిక్షణ పొందిన ఏనుగులను తీసుకొచ్చి ఇక్కడున్న అడవి ఏనుగులను వాటి ద్వారా కంట్రోల్ చేస్తే కొంతవరకు పంట నష్టం జరగకుండా కాపాడవచ్చని డి.ఎఫ్.వో తెలిపారన్నారు మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి ఆ శిక్షణ పొందిన ఏనుగులను పలమనేరు నియోజకవర్గానికి తెచ్చుకోగలి గితే ఈ ప్రాంతం హైవేలో ఉండడం వల్ల ఓవైపు టూరిజం అభివృద్ధి చెందుతుందని మరోవైపు రైతుల పంటలకు నష్టం కలగకుండా నివారించేందుకే అవకాశం ఉంటుందన్నారు ఆ విధంగా చేసేందుకు త్వరలోనే ఓ కార్యాచరణ తీసుకువస్తామని స్పష్టం చేశారు.ఎక్స్ప్రెస్ హైవే కొరకు ఫారెస్ట్ ల్యాండ్ నుంచి సుమారు 65 హెక్టర్లు రోడ్డు ఏర్పాటుకు ఇవ్వడం మూలంగా రూ. 18 కోట్ల దాకా పరిహారం సంబంధిత శాఖకు అందిందని ఆ మొత్తాన్ని ఈ పలమనేరు నియోజకవర్గం లోనే వాడుకో గలిగితే రెండు రకాల లాభం అటు రైతులకు ఇటు టూరిజం ఏర్పాటుకు ఉపయోగపడుతుందని అధికారులు మంచి ఆలోచన చెప్పడం జరిగిందన్నారు. దీన్ని పూర్తి స్థాయిలో తెచ్చేందుకు ముఖ్య మంత్రి దృష్టికి మరియు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి నా వంతు కృషి చేస్తానన్నారు. వీటివల్ల ఏనుగుల దాడులతో ప్రాణ, ఆస్తి నష్టాలను జరగకుండా అరికట్ట వచ్చని భావిస్తున్నాన్నారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ఆర్ఓ శివన్న, ఎఫ్.బి.ఓ, ఎస్ఎఫ్ వోలు, టిడిపి నాయ కులు ఆర్.వి.బాలాజీ, ఆర్.బి.సి కుట్టి, గిరి బాబు, నాగరాజు, సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా, చాంద్ భాష, హనీఫ్, గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో సబ్సిడీపై నిత్యవసర సరుకులు విక్రయాలు

విశాలాంధ్ర -గూడూరు: నిత్యవసర వస్తువుల ధరలు విపతంగా పెరిగిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణలో రైతు బజార్లలో ఒక కేజీ కందిపప్పు 160 రూపాయలు, స్టీమ్ బియ్యం కేజీ 49 రూపాయలు, మరొక రకం కేజీ 48 రూపాయల చొప్పున విక్రయించే విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని గూడూరు తాసిల్దార్ గూడూరు తాసిల్దార్ కరుణ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గూడూరు పట్టణంలోని రైతు బజార్లో తిరుపతి జిల్లా రైస్ మిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు హెూల్ సేల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ విక్రయ కేంద్రాన్ని గూడూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడూరు తాసిల్దార్ కరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ భరించి సరసమైన ధరలలో నాణ్యమైన సరుకుల అమ్మకం నినాదంతో రైతు బజార్లలో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హజ్మతుల్లా ఖాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు చెంచు రామయ్య, వాటంబేడు శివకుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసుల్లో కోర్టుకు హాజరైన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసిపి ప్రభుత్వ పాలనలో 2021 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమ కేసుల్లో గురువారం శ్రీకాళహస్తి కోర్టుకు టిడిపి నాయకులు రెడ్డివారి గురవారెడ్డితోపాటు పలువురు నాయకులు హాజరయ్యారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలో 2021 పంచాయతీ ఎన్నికల్లో వైసిపి జగన్మోహన్ రెడ్డి సైకో ప్రభుత్వంలో మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో నామినేషన్ చించి వేస్తున్న సందర్భంగా ప్రజాస్వామ్యతంగా అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన నాయకులపై అప్పటి సీఐ శివకుమార్ రెడ్డి అక్రమ కేసు నమోదు చేయడం జరిగింది. దానికి సంబంధించిన మొదటి వాయిదాకి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కె.శివశంకర్ రెడ్డి, నాయకులు పి.నాగరాజు నాయుడు, కేకే రమణ, అప్పటి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, ప్రసాద్, వినోద్, హరి, పలువురు నాయకులు శ్రీకాళహస్తి కోర్టుకు హాజరయ్యారు. న్యాయవాదులు సంధ్య, జై సారధి పర్యవేక్షించారు. సైకో పరిపాలన లో పెట్టిన కేసులు సైకో పోయినా కేసులు వదల లేదని టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

అధిక ధరలు నియంత్రించడం మా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర- వెంకటగిరి: రాష్ట్రంలో నిత్యావసర ధరలను నియంత్రించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ అన్నారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యాన తిరుపతి జిల్లా రైస్ మిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు హెూల్సేల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ నిర్వహణ లో వెంకటగిరి లో ఏర్పాటు చేసిన వీటీయన్ రైస్ మార్ట్ ను గురువారం కురుగొండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అధిక ధరలు వెచ్చించి బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారన్నారు. పేదవారికి తోడుగా ఉండాలన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చౌక ధరల్లో బియ్యం, పప్పులు అందించాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా తిరుపతి జిల్లా రైస్ మిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు హెూల్సేల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ వారు ముందుకు వచ్చి వారి ఆధ్వర్యంలో మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే నిత్యావసర సరుకులు బియ్యం, కందిపప్పును విక్రయించేలా సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి బీజేపీ ఇంచార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు, జనసేన పార్టీ ఇంచార్జ్ గూడూరు వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షుడు శ్రీరామదాసు గంగాధర్ రూరల్ అధ్యక్షులు చంద్రమౌళి రెడ్డి మాజీ ఏఎంసి చైర్మన్ పులుకులు రాజేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, వీటియన్ రైస్ మార్ట్ యజమాని తిరుపాల్ నాయుడు మాజీ జడ్పిటిసి రామచంద్ర నాయుడు పోలేరమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ మురళి, వెంకటముని, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

'డయల్ యువర్ ఎమ్మెల్యే' ప్రారంభం

విశాలాంధ్ర-చిత్తూరు: డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, వీలైనంత ఎక్కువ సమస్యలు వచ్చే గురువారం లోపల పరిష్కరిస్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరపాలకతో పాటు, గుడిపాల, చిత్తూరు రూరల్ ప్రాంతాల నుంచి ప్రజలు ఫోన్ ద్వారా సమస్యలను ఎమ్మెల్యేకు వినిపించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను ఎమ్మెల్యే స్వయంగా విని నమోదు చేసుకోవడంతో పాటు సావధానంగా సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ అరుణ, మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సీఐ విశ్వనాథ రెడ్డి, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల అధికారులు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఫోన్ ద్వారా అందిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సత్వరం క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. నగరంలో పారిశుద్ధ్యం నిర్వహణ, ఇళ్ల నిర్మాణం, రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటుపై సంబంధిత అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మండల స్థాయిలో, పోలీసులు సంబంధించిన సమస్యలను సంబంధిత ఫిర్యాదుదారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కరించడం, అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడ రాజీ పడవద్దన్నారు. ప్రజలకు మంచి పనులు చేయడం, సమస్యలను పరిష్కరిస్తాం అనే భరోసా ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు మంచి పేరు తేవాలన్నారు. ఇదే సమయంలో నగరపాలక పరిధిలో అభివృద్ధి పనుల కోసం నిధుల కొరత ఉందని, నగరవాసులు పన్నులు సకాలంలో చెల్లించడం ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం చేయవచ్చని, ఇందుకోసం నగరవాసులు సహకరించాలని పిలుపునిచ్చారు. నగరపాలక కార్యాలయంలో గురువారం నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో మొత్తం 39 ఫిర్యాదులు అందినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్ అరుణ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత శాఖల వారీగా పంపడం జరుగుతుందని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించి నివేదికలను వారంలోగా అందించాలన్నారు.

తక్కువ ధరలకు బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-చంద్రగిరి: అధిక ధరలు నియంత్రణలో భాగంగా చంద్రగిరి సూపర్ మార్కెట్ లో తనిఖీలు చేసిన ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి బస్టాండ్ ఎదురుగా ఉన్న స్వర్ణ సూపర్ మార్కెట్ లో విక్రయ ధరలను అడిగి తెలుసుకున్నారు. పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరలకు బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాన్ని స్వర్ణ సూపర్ మార్కెట్లో వారు ప్రారంభించారు. మార్కెట్ లో అధిక ధరలకు కొనుగోలు చేయలేని సామాన్య మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని వారు తెలిపారు. కిలో కందిపప్పు 160 ఒక్కొక్కరి రెండు కేజీల చొప్పున విక్రయం చేస్తారన్నారు. మేలు రకం మూడి బియ్యం కిలో 48, స్టీమ్ రైస్ 49 చొప్పున బిస్తాలు అందుచేయటం జరుగుతుందని తెలిపారు. సామాన్య ప్రజలకు సరుకుల ధరలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ గురువారం పంచాయితీ యంత్రాంగంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ బాదూరు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కెఎం రాజా తోపాటు అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ఇండ్లు, పరిసరాలతో పాటు మొత్తం గ్రామంలో నీళ్లు నిల్వకుండా చేయడం, దోమల నివారణకు ఆయిల్ బాల్స్, తాగునీటి ట్యాంకులను పరిశుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు ముమ్మరంగా చేపడుతున్నారు. ప్రత్యేకంగా విద్యార్థులు ఉంటున్న సంక్షేమ వసతి గృహాల ఎదుట, బజారు వీధులలో, పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. వీధులు, మురుగు కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రెయింగ్తో పారిశుధ్యంపురం చేపట్టారు ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, మాట్లాడుతూ, పంచాయతీ పరిధిలోని కాలనీలలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పంచాయతీ ప్రజలు అధికారులకు సహకరించాలని వెల్లడించారు.

నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - చంద్రగిరి: విద్యుత్ సరఫరా లో ఏర్పడే సమస్యలు పరిష్కారం కోసం శుక్రవారం చంద్రగిరి మండల పరిధిలోని నరసింగాపురం, నాగయ్య గారి పల్లి, రామిరెడ్డి పల్లి, కూచివారిపల్లి,బుచ్చినాయుడు పల్లి, శంకరయ్య గారి పల్లి, పుల్లయ్య గారి పల్లి, బంధార్లపల్లి, కొటాల, రంగంపేట, నారావారి పల్లి, కందుల వారి పల్లి, శేషాపురం, చిన్నారామాపురంభీమవరం మరియు యల్లంపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరాకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శేషాద్రి రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు. ప్రతి నెల రెండవ శనివారం మరమ్మతుల పని జరుగుతుందన్నారు.

వైసిపి వార్డ్ మెంబర్ దాదాగిరి

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: ఏడాది పాటు పంట పండించేందుకు లీజుకు ఇచ్చిన భూమి గడువు ముగియడంతో ఖాళీ చేయమన్నందుకు దౌర్జన్యం చేసిన ఘటన మండలంలోని కమళ్ళ గ్రామంలో వెలుగు చూసింది. బాధితుడు యెండ్లూరి మధు తెలిపిన వివరాల మేరకు.. కమళ్ల గ్రామం కొత్తపల్లెలో తన ఎకరా పొలాన్ని అదే గ్రామంలో ఉంటున్న వైసిపి వార్డ్ నెంబర్ విశ్వనాథరెడ్డికి ఏడాది పాటు పంట పండించేందుకు లీజుకు ఇచ్చానని తెలిపారు. గడువు ముగిసి రెండు నెలలు అవుతున్న ఖాళీ చేయమంటే దౌర్జన్యం చేసి, గొడవకు వస్తున్నారని మధు ఆవేదన వ్యక్తం చేశారు. తన పొలాన్ని తిరిగి విశ్వనాథరెడ్డి చెర నుంచి విడిపించి ఇవ్వాలని గురువారం మధు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంపీపీ భర్త అండతో తనపై అడుగు అడుగున దౌర్జన్యానికి దిగుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిని ఖాళీ చేయమంటే ఇలా గొడవకు రావడం దుర్మార్గమని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంగా ఎస్సై బాధితుడికి తగు న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - తడ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ తడ మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ సభ్యత్వ మెగా క్యాంపెయిన్ ను యూ టీ ఎఫ్ జిల్లా మహిళా కార్యదర్శి కె.ఎం.ఎస్ సునీల ఆధ్వర్యంలో గురువారం తడ మండలంలో అన్ని పాఠశాలలలో 98 మంది ఉపాధ్యాయులను యుటిఎఫ్ సభ్యులుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యలను వారి బాధలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా యుటిఎఫ్ సంఘంగా ఉపాధ్యాయులకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని యుటిఎఫ్ తిరుపతి జిల్లా మహిళా కన్వీనర్ సునీల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ బాబు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేటి నవీన్ కుమార్, కె రాంబాబు, కార్యదర్శులు ఎన్ శ్రీనివాసులు, పి దుర్గా దేవి, ఎం వెంకటేశ్వర్లు, బి సతీష్ బాబు, ఏ సీనమ్మ, ఎన్ రవికుమార్, డీ కుమా రి కిరణ్, కే సుధాకర్, ఎస్ కే సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా పెరుగుదల నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర- సత్యవేడు: జనాభా పెరుగుదల తో తలెత్తే నష్టాలపై యువతకు అవగాహన కల్పించాల్సి ఉందని సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జనాభా పెరుగుదల అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ జనాభా పెరిగేకొద్దీ దేశానికి భారమే నన్నారు. అంతకు మునుపు జనాభా పెరుగుదల నష్టాలపై దాసుకుప్పం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం బయలుదేరిన నుంచి ర్యాలీ దాసుకుప్పం గ్రామం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, ల్యాబ్ టెక్నీషియన్ మురళి,సూపర్వైజర్ నాగజ్యోతి, ఫార్మసిస్ట్ భార్గవి, స్టాఫ్ నర్స్ వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యం సీజ్

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణానికి సమీపం లోని డిపో వద్ద నెల్లూరు వైపు వెళ్లే జాతీయరహదారి లో అనుమానాస్పదంగా వెళుతున్న ఓ లారీని రెవిన్యూ అధికారి సులూరుపేట తాసిల్దార్ గోపాలకృష్ణ వెంబడించి పట్టుకోవడం జరిగింది, అధికారుల తనిఖీ లో లారీ ఉన్నవన్నీ రేషన్ బియ్యముగా గుర్తించారు, చంద్రముని పర్యవేక్షణలో, తాసీల్దార్ గోపాలకృష్ణ అధ్వర్యం లో లారీలోని సుమారు 26 టన్నుల బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఇది తమిళనాడు రేషన్ బియ్యమా లేక ఆంధ్ర రేషన్ బియ్యమా అనేది దర్యాప్తులో తేలుతుందని తెలియజేసారు, మధుబాబు కూడా ఉన్నారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ గోపాలకృష్ణ ఒక్కరే లారీని వెంబడించి టోల్గేట్ వద్ద లారీని పట్టుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ పేదలకి అందాల్సిన బియ్యాన్ని స్మగ్లర్లు పక్క రాష్ట్రాలకు తరలిస్తుంటే ఉపేక్షించేది లేదని ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా నడుచుకుంటే వారిపై చర్యలు చేపడతామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.

మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి

విశాలాంధ్ర-నాయుడుపేట: పర్యావరణం పరిరక్షణ కోసం నాయుడుపేట నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మాజీ అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభ ఉపన్యాసం చేశారు. నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు మెరుగైన పర్యావరణం పరిరక్షణ కోసం "ప్రకృతిని పెంపొందించుకోండి ప్రకృతి మిమల్ని పెంపొందిస్తుంది" అన్ననినాదంతో ఈ ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. నారాయణ విద్యాసంస్థల చిన్నారులు రకరకాల చెట్ల వేషధారణలో ముద్దుగొలుపుతూ, ఈర్యాలీలో పాల్గొన్నారు. మరి కొందరు విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను, నృత్య రూపకంగా ప్రదర్శించి, పట్టణప్రజల మనసు హత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల క్లస్టర్ ప్రిన్సిపాల్ రియాజ్, నాయుడుపేట నారాయణ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఏవో గౌస్ బాషా, నారాయణ విద్యాసంస్థల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని ఒకరు మృతి

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మండల పరిధిలోని పెంగరగుంట గ్రామ సమీపంలోని అటవి ప్రాంతంలో ఓ నీలగిరి చెట్టుకు వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగు చూసింది.. వివరాల్లోకెళ్తే మండలంలోని టీవడ్డురు గ్రామానికి చెందిన శంకర్ కుమారుడు ఉదయ్ కిరణ్ 22 గత ఆరు నెలల క్రితం ఇతనికి వివాహం అయింది. ఈ నే పధ్యంలో ఆషాఢ మాసం ప్రస్తుతం రావడంతో అతని భార్య పుట్టింటికి వెళ్లడం జరిగింది. దీంతో మనస్థాపానికి గురైన ఉదయ్ కిరణ్ గరగుంట గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఓ నీలగిరి చెట్టుకు ఉరివేసుకొని గత నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే పశువుల కాపర్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రిపుల్ ఐటీకి పల్లె విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ట్రిపుల్ ఐటీ విద్యకు ఎంపికయ్యారు. మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నవ్య దేవాంగ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రూపేష్ కుమార్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ట్రిపుల్ ఐటీ ఎంపిక జాబితాలో మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాల విద్యార్థిని నవ్య దేవాంగ ఇడుపులపాయ క్యాంపస్కు ఎంపికైనారు. నవ్య దేవాంగ పదవ తరగతిలో 578 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. నవ్య దేవాంగను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఎస్‌వియులో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఈరోజు ప్రపంచ జనాభా దినోత్సవం ను డిపార్ట్మెంట్ ఆఫ్ పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ విభాగంలో నిర్వహించి నాడమైనది దీనికి ముఖ్యఅతిథిగా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి పద్మనాభం గారు మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల జరిగే నష్టాలు మరియు యువత పెరుగుదల వల్ల జరిగే ప్రయోజనాల అభివృద్ధి జనాభా పెరుగుదలతో పాటు ఆహార నిల్వలు పెరగాలని లేనిపక్షంలో తీవ్ర అనర్థాలు జరిగే అవకాశం ఉందని తెలియజేశారు. అనంతరం సెట్విన్ సీఈవో మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ జనాభా మన దేశ జనాభా విపరీతంగా పెరుగుతున్నాయి మన దేశ జనాభాలో యువత ఎక్కువగా ఉండడం అభివృద్ధికి సూచికమని కొన్ని దేశాలలో జనాభా అధికంగా ఉండటం వల్ల ఆకలి చావులు కూడా తప్పడం లేదని తెలియజేశారు తర్వాత డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ టి చంద్రశేఖరయ్య మాట్లాడుతూ మన దేశ జనాభా 1987 జూలై 11న 5 బిలియన్లు అయిందని అప్పటినుంచి జనాభా దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రపంచ జనాభాలో మన దేశ జనాభా 17 శాతం గా ఉందన్నారు మరణాల రేటు తగ్గుతూ జననాల రేటు పెరుగు తోందని అందుకు అనుగుణంగా వైద్య సౌకర్యాలు కూడా బాగా ఉన్నాయని కొనియాడారు తర్వాత సోషల్ వర్క్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సాయి సుజాత మాట్లాడుతూ జనాభా పెరుగుదల ఆందోళనకర విషయమని దానివల్ల నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరుగు తుందని ఆహార నిల్వలు తగ్గుతున్నాయని తెలియజేశారు అనంతరం శ్రీ పద్మావతి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ సోషల్ వర్క్ హెడ్ సి సుజాతమ్మ మాట్లాడుతూ జనాభా పెరుగుదలను ఒక ప్రణాళిక బద్ధంగా తగ్గించాలని అందుకు సమావేశాలు నిర్వహించాలని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు పోటీలలో గెలుపొందిన వారిలో యూనివర్సిటీ అయ్యే ఎస్ ఈ కాలేజీ శ్రీ పద్మావతి డిగ్రీ కాలేజీ లా కాలేజీ డిపార్ట్మెంట్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్ర బ్యాంకు మాజీ మేనేజర్ సుబ్రహ్మణ్యం అకాడమిక్ కన్సల్టెన్సీలు సునీల్ కుమార్, రేనా ,కోదండరామిరెడ్డి ,శివప్ప పార్థసారథి ,మరియు నాన్ టీచింగ్ భాగ్యలక్ష్మి శ్రీహరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గారూ..! గాంధీజీపై మీరైనా కరుణించండి

- విగ్రహ ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎమ్మెల్యే గారూ...! గాంధీజీపై మీరైనా కరుణించండని శ్రీకాళహస్తి వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరు మాసాలకు పైగా జాతిపిత విగ్రహం మూలన పడేయటం ఎంత వరకు న్యాయమని... ఇది ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యమేనని పట్టణ వాసులు అంటున్నారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చొరవ తీసుకుని గాంధీజీ విగ్రహానికి మోక్షం కల్పించాల్సి ఉంది. ఇందుకు సంబందించి వివరాలు పరిశీలిస్తే... ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో బిక్షాల గాలిగోపురం వద్ద కొన్ని దశాబ్దాలుగా మహాత్మాగాంధీ విగ్రహం ఉండేది. పార్టీలకు అతీతంగా ఎవరైనా ఇక్కడ శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహించుకుం టుంటారు. విగ్రహానికి వినతిపత్రాలు ఇస్తూ కూడా తమ నిరసనలు తెలియజేసేవారు. అంతేకాకుండా ఏదైనా ర్యాలీలు, ధర్నా కార్యక్ర మం చేయాలంటే ఇక్కడ నుంచి ప్రారంభిస్తుంటారు. ఆలయం ముం దే ఉన్న ఈ విగ్రహానికి ఎంతో చరిత్ర ఉంది. అయితే ఇక్కడ గతంలో ఉన్న దేవాంగ మండపాన్ని తొలగించటంతో తిరిగి వారికి చ్చిన హామీ మేరకు ఇక్కడ తిరిగి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులకు అడ్డంగా ఉందనే కారణం చూపుతూ గాంధీజీ విగ్రహం తొలగించారు. వాస్తవానికి గాంధీజీ విగ్రహం తొలగించాలంటే జిల్లా స్థాయి అధికారుల అనుమతి తీసుకోవాలి. అయితే శ్రీకాళహస్తి అధికారులు ఈ నియమం పాటించలేదు. అప్పటి అధికార పార్టీ నేతల ఒత్తిడికి తలొగ్గి... వారి స్వార్థ ప్రయోజనాల కోసం జాతిపిత విగ్రహం తొల గించి మూలన పడేశారు. గాంధీజీ విగ్రహం తొలగించి సుమారు ఆరు మాసాలు అవుతోంది. అయినా విగ్రహం పునః ప్రతి ష్టించడా నికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇలా నిర్లక్ష్యం చేయడం వలన శ్రీకాళహస్తి వాసుల మనోభావాలు దెబ్బతింట ున్నాయి. శ్రీకాళ హస్తిశాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిఅయినా జోక్యం చేసుకుని జాతిపిత విగ్రహం పునః ప్రతిష్టకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వైఎస్ఆర్సీపీ కార్యకర్త తంగాపేచీరాజ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: ఎంపీ

విశాలాంధ్ర - తిరుపతి : టీడీపీ గుండాల దాడిలో గాయపడి తిరుపతి రూయా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్త తంగా పేచీ రాజ్ ని పరామర్శించి దైర్యం చెప్పారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇలాంటి దాడులు ఎవరూ ప్రోత్సహించ రాదని ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడుస్తున్నా కూడా అభివృద్ధి, ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై ఇలాంటి దాడులు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ దాడికి సంబంధించి స్థానిక సీఐతో మాట్లాడి విచారణ పారదర్శకంగా జరిపి నిందుతులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

తిరుమల శ్రీవారి ఆరాధన విధానానికి మూలం శ్రీ వైఖానస భగవత్ శాస్త్రం : శ్రీ రాఘవ దీక్షితులు

విశాలాంధ్ర - తిరుమల: శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆరాధన విధానానికి మూలం శ్రీ వైఖానస మహర్షి రచించిన వైఖానస భగవత్ శాస్త్రమని తిరుమల శ్రీ వైఖానస ట్రస్ట్ అధ్యక్షులు రాఘవ దీక్షితులు పేర్కొన్నారు. తిరుమల ఆస్థాన మండపంలో శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ , టిటిడి ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం శ్రీ మరీచి మహర్షి తిరు నక్షత్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ రాఘవ దీక్షితులు మాట్లాడుతూ, వైఖానస భగవత్ శాస్త్రం వేదంతో కూడినదని దేవాలయ సంస్కృతికి మూలమైన వేదమంత్రాలతో జరిపే వైఖానస ఆరాధన తిరుమల శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైనదని చెప్పారు. వేల సంవత్సరాలుగా శ్రీవారికి పూజలు ఉత్సవాలు శ్రీ వైఖానస ఆగమం ప్రకారం జరుగుతున్నాయని, ఈ ఆగమ శాస్త్రాన్ని శ్రీ మరిచి మహర్షి విమానార్చనకల్పం, ఆనంద సహిత గ్రంథాలలో విధివిధానాలతో సమగ్రంగా వివరించారని తెలిపారు.

ఏపీపీడిటి ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాల్సిందే : ఏఐటీయూసీ

విశాలాంధ్ర -చిత్తూరు : ఏపీపీడిటి ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చిత్తూరు ఆర్టీసీ టు డిపో ముందు ఏ పీ పీ డి టి ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ ఎర్రజెండా ఆవిష్కరించారు ఎంప్లాయిస్ యూనియన్ చరిత్రను వివరించారు కార్యక్రమానికి విచ్చేసిన చిత్తూరు జిల్లా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఆర్టీసీ సంస్థ ఏర్పాటు నుండి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ ,కార్మికుల హక్కుల కోసం ,సమస్యల పరిష్కారం కోసం ,వారి సంక్షేమం కోసం1952 లో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏర్పాటైన నాటి నుండి 73 సంవత్సరాల గా అనేక ఆటుపోట్లు తట్టుకొని అనేకమంది త్యాగాలు చేసి ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం, సంక్షేమం కోసం ధైర్యంగా, దమ్ముగా నిక్కచ్చిగా నిజాయితీగా రాజీలేని పోరాటాలు నిర్వహించి నేటికీ పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అని కొనియాడారు ఉద్యోగుల, కార్మికుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఏపీపీడీసీ పార్టీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యకర్తలు పోరాటాలు చేయాల్సిందేనని, యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏపీ పిడిటి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, ఏఐటీయూసీ నగర కార్యదర్శి దాసరి చంద్ర , ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే రమాదేవి, ఏఐటీయూసీ నాయకులు దేవరాజులు, ఏపీడిటీ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జగన్నాథం, చలపతి, వాసన్, ప్రసాద్ , అన్బు, చక్రవర్తి, హేమకుమారి ,లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా ప్రాంక్ వీడియోలు తీయడం హేయ మైన చర్య : టీటీడీ

- అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు

విశాలాంధ్ర - తిరుమల శ్రీవారి సర్వదర్శనం క్యూ లైన్ లో దర్శనానికి వెళ్తూ కొందరు తమిళ యూట్యూబర్లు భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా తీసిన ప్రాంక్ వీడియో హేయ మైన చర్య అని టీటీడీ తీవ్రంగా ఖండించింది.వివరాల లోకి వెళ్తే నారాయణగిరి షెడ్స్‌లోని క్యూలో వెళ్తూ మరో కంపార్టుమెంట్ తాళాలు తీసే ఉద్యోగిలా కొందరు యూట్యూబర్లు ఒక ప్రాంక్ వీడియో ని రూపొందించగా, కంపార్ట్మెంట్ లో నిరీక్షిస్తున్న భక్తులు ఆ తాళాలు తీసే వ్యక్తిని టీటీడీ ఉద్యోగిగా భావించి ఒక్కసారిగా పైకి లేవగానే వెంటనే కంపార్టుమెంట్ నుంచి వెకిలిగా నవ్వుతూ పరుగులు పెట్టే ఆ యూట్యూబర్ వీడియో సామాజిక మాధ్యమాల్లో ముఖ్యంగా తమిళనాట వైరల్ అయ్యింది .సాధారణంగా నారాయణగిరి షెడ్స్ దాటి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ప్రవేశించక ముందే భక్తుల నుండి మొబైల్స్ డిపాజిట్ చేయడం జరుగుతుంది. నిత్యం భక్తుల గోవింద నామాలతో మారుమ్రోగే తిరుమల కంపార్ట్మెంట్లలో, వారి మధ్యనే ఉండి ఒకరిద్దరు ఆకాతాయిలు చేసిన ఈ వికృత చేష్టలతో భక్తుల మనోభావాలు దెబ్బ తిన్నాయి. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టీటీడీ హెచ్చరించింది.

చిత్తూరు ఎంపీని సన్మానించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : చిత్తూరు పార్లమెంట్ నెంబర్ దగ్గుమల్ల ప్రసాదరావును గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ గ్రహీత, జిల్లా ఎస్సీ సెల్ మాది కార్య నిర్వాహక కార్యదర్శి తలారి మునికృష్ణ, చిత్తూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్య నిర్వాక కార్యదర్శి కె గోవిందరాజులు కలిసి సాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్తూరు జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుందని. పేర్కొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటీ, వడమాలపేట, నగరి, నాగలాపురం, డక్కిలి, ఐరాల, రామచంద్రాపురం, సదుం, యాదమరి, వరదయ్యపాళెం బంగారుపాలెం, రొంపిచెర్ల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9490952134